**SET-4**

**Series SGN** **Code No. 7**

Roll No. [ ][ ][ ][ ][ ][ ][ ]

Candidates must write the Code on the title page of the answer-book.

- ఈ ప్రశ్నా పత్రంలో అచ్చు వేసిన **6** పుటలు ఉన్నాయో లేదో చూడండి.
- విద్యార్థి ప్రశ్నా పత్రంలో కుడివైపు ఇచ్చిన కోడ్ సంఖ్యను సమాధాన పత్రంలోని ముఖ పత్రంలో ఉండాలి.
- **12** ప్రశ్నలు ఉన్నది లేనిది పరిశీలించండి.
- **సమాధానాలను రాయడానికి ముందు ప్రశ్నావళి పత్రంలోని వరుసంఖ్యను రాయండి.**
- ఈ ప్రశ్నావళి పత్రాన్ని చదవడానికి 15 నిమిషాలు కేటాయించడం జరిగింది. ప్రశ్నావళి పత్రాన్ని ఉదయం 10.15 ని యివ్వబడుతుంది. 10.15 నుండి 10.30 వరకు విద్యార్థులు ప్రశ్నావళి పత్రాన్ని మాత్రమే చూడాలి. ఈ కాలంలో సమాధాన పత్రంలో ఏమీ రాయకూడదు.

- Please check that this question paper contains **6** printed pages.
- Code number given on the right hand side of the question paper should be written on the title page of the answer-book by the candidate.
- Please check that this question paper contains **12** questions.
- **Please write down the Serial Number of the question before attempting it.**
- 15 minute time has been allotted to read this question paper. The question paper will be distributed at 10.15 a.m. From 10.15 a.m. to 10.30 a.m., the students will read the question paper only and will not write any answer on the answer-book during this period.

# తెలుగు

# TELUGU

*సమయం : 3 గంటలు* *మొత్తం మార్కులు : 100*

*Time allowed : 3 hours* *Maximum Marks : 100*

## విభాగం - ఎ

**1.** (అ) ఈ క్రింది వానిలో **ఒక** దానికి గణ విభజన చేసి పద్య లక్షణాలతో సమన్వయం చేయండి : *5×1=5*

(i) పుడమిని పెక్కు సత్కవులు పుట్టిరి ముట్టిరి సత్కవిత్వపుం

(ii) ప్రభు మేనివై గాలివై వచ్చినంతనే

పాషాణమొక్కటి స్పర్శవచ్చె

(అ) క్రింది వానిలో **రెండింటికి** అలంకారం గుర్తించి లక్ష్య లక్షణ సమన్వయం చేయండి : *5×2=10*

(i) కళింగయుద్ధంలో రక్తపుటేరులే ప్రవహించాయి.

(ii) చెలీ! నీ మృదుపాదాలు భూమిని తాకుట వలననేమో అరుణ రాగ రంజితాలైనాయి

(iii) వివేకానందుడు తన ప్రసంగాలచే జగతిని జ్ఞానజ్యోతిని వెలిగించి అజ్ఞానాంధకారాన్ని పారద్రోలెను.

**2.** ఈ కింది ఆంగ్ల గద్యాంశాన్ని తెలుగు లోనికి అనువదించండి : *7×1=7*

If literature is always made to serve as the mirror of society, will it not be a dull and monotonous reading ? As literature is mostly intended to serve as an escape from life, it should contain a great element of imagination, because imagination is a great means of escape from the realities of life. The function of literature being two-fold, namely, to instruct as well as to create, it should contain both the elements, imagination and reality. If literature contained the element of reality, it would have been extremely boring to the reader, because very few of us would like to go to the theatre or to the screen or even to read such dramas, stories, or novels which give us a vivid and correct picture of human life and character. It is imagination that makes things colourful, while it is reality that makes things rather charmless and even unpleasant.

## విభాగం - బి

**3.** కింది గద్యాంశం చదివి దిగువ ఇవ్వబడిన ప్రశ్నలకు సమాధానాలు రాయండి : *2×5=10*

వర్ణనా ప్రాధాన్యం కలది ప్రబంధం. పద్దెనిమిది రకాల వర్ణనలతో కూడినది ప్రబంధం. కవిఊహల్లో తప్ప వాస్తవానికి అనుభవంలో లేని వాటిని ప్రబంధ కవులు వర్ణిస్తారు. సరోవరంలో హంసలుంటాయని, చకోరపక్షులు వెన్నెల తాగుతాయని, చాతకపక్షి వాన నీటిని మాత్రమే తాగుతుందని, స్త్రీల స్పర్శ వల్ల పూవులు పూస్తాయని ప్రబంధాలలో వర్ణించబడుతుంది. పురాణాది రచనలనుంచి కథను గ్రహించి విస్తరించి వ్రాయటం ప్రబంధ లక్షణం. ఈ కథావస్తువు లేదా ఇతివృత్తం ప్రఖ్యాతం కావచ్చు, కేవలం కల్పింత. కావచ్చు లేదా మిశ్రమం కావచ్చు. సామాన్యంగా ప్రబంధాలలో కథ ఏకనాయకాశ్రయమై ఉంటుంది. ఎన్ని ఉపకథలున్నా ఏక సూత్రత ఉండాలి. దాన్నే వస్త్వైక్యత అన్నారు. వస్తువు సామాన్యంగా శృంగారానికి సంబంధించి వుంటుంది. చివరికి భక్తిప్రాధాన్యం గల కథల్లో కూడా శృంగారానికే పెద్దపీట వేస్తారు.

ప్రబంధంలో నాయకుడు, నాయిక ప్రధాన పాత్రలు. వీరిచుట్టూ కథ తిరుగుతూ ఉంటుంది. ప్రబంధకవుల రచనా విధానం ప్రత్యేకమైనది. కావ్యాదిలో కృతిపతి వర్ణన, పూర్వకవి స్తుతి, కుకవినింద, దైవప్రార్థనలు గల అవతారికలు తప్పనిసరి. పాండిత్య ప్రదర్శనలో, ఊహావిహారంలో కవులు ఒకరికొకరు పోటీపడుతుంటారు. ఛందస్సులో వైవిధ్యం ప్రదర్శిస్తారు. చిత్రకవిత్వం, గర్భ, బంధకవిత్వాలపై ప్రబంధకవులకు మోజు ఎక్కువ. ప్రబంధ కవుల దృష్టి లౌకిక దృష్టి. అంటే ధర్మప్రచారం, నీతిబోధలు పురాణ కవుల కున్నంతగా ప్రబంధ కవులకుండవు. ప్రబంధ శబ్దం నన్నెచోడుని కాలంనుంచి ప్రచారంలో ఉంది. నన్నెచోడుని కుమరసంభవంలో, ఎర్రన నృసింహపురాణంలో, నాచన ఉత్తరహరివంశంలో, శ్రీనాథుని శృంగారనైషధంలో, పినవీరన శృంగార శాకుంతలంలో ప్రబంధ వాసన గుబాళించినా అవి సమగ్ర ప్రబంధములు కావు. శ్రీకృష్ణదేవరాయల కాలాన్ని ప్రబంధ యుగంగా పేర్కొంటారు. ప్రబంధ లక్షణాలన్నీ సమకూర్చుకున్న మొట్టమొదటి ప్రబంధం అల్లసాని పెద్దన రచించిన మనుచరిత్రయే.

**ప్రశ్నలు:**

(i) వాస్తవానికి భిన్నంగా ప్రబంధకవులు వేటిని వర్ణిస్తారు ?

(ii) వస్త్వైక్యత అంటే ఏమిటి ?

(iii) ప్రబంధాలలో వర్ణింపబడే ప్రధాన రసం ఏది ?

(iv) ప్రబంధకవుల రచనా విధానం ఏమిటి ?

(v) పురాణ కవులకు ప్రబంధకవులకు గల తేడా ఏమిటి ?

## విభాగం – సి

**4.** కింది వానిలో ఏదైనా **ఒక** విషయాన్ని గురించి రెండు వందల పదాల్లో వ్యాసం రాయండి : *10×1=10*

(i) దేశభాషలందు తెలుగు లెస్స

(ii) విద్యార్థులపై సెల్ ఫోన్ ప్రభావం

(iii) శాస్త్రవిజ్ఞానం – మానవాభ్యుదయం

(iv) మన ఆహార వ్యవస్థ

## విభాగం – డి

**5.** కింది వానిలో **ఒక** దానికి అర్థ సందర్భాల్ని రాయండి : *4×1=4*

(i) ఆయన ఒక్కసారి తన చల్లని వ్రేళ్ళతో నామెడ నిమిరితే చాలు.

(ii) లేచి రావలసినవాడే ఎందుకాగెనో అని నివ్వెరపాటు కలుగుతుంది.

**6.** కింది వానిలో **రెండింటికి** సమాధానాలు రాయండి : *5×2=10*

(i) గోల్కొండ పట్టణ నిర్మాణ విశిష్టతలు తెల్పండి.

(ii) చిత్రకారునిగా, కళా విమర్శకునిగా అడవి బాపిరాజు ప్రత్యేకతలు ఏవి ?

(iii) చార్లీ చాప్లిన్ వ్యక్తిత్వాన్ని మీ పాఠం ఆధారంగా విశదపరచండి.

**7.** కింది వానిలో **ఒక** ప్రశ్నకు సమాధానం రాయండి : *8×1=8*

(i) పుల్లమ్మ వివాహ బంధం విషయంలో తండ్రి మల్లయ్య పడ్డ ఆవేదనను, అంతిమంగా వీరయ్యకు కలిగిన కనువిప్పును వివరించండి.

(ii) 'ఎక్కడి గొంగళి అక్కడనే' నాటికలో అవినీతి తీరుతెన్నుల్ని వేర్కొనండి.

**8.** కింది వానిలో **ఒక** పద్యాన్ని పరిచయం చేసి అన్వయ క్రమంలో ప్రతి పదానికి అర్థం వ్రాసి తాత్పర్యాలను పేర్కొనండి : *8×1=8*

(i) ఈసును గోపము న్మది వహించి పులోమజ వేడి మాటకై
గాసిలి మేన సొమ్ముడిపి కన్నుల ( గ్రమ్మెడు నీట( జందనం
బోసరిలంగ (జేసి శిరమొయ్యన వంచి కపోలపాళివై(
జే సమకొల్పి యొక్క యెడ( జింతులుచుండెడు నంతలోపలన్

(ii) ఏమో నా హృదయంబు నిన్ను గని యిట్లే చాపమందాసమై
భామా సన్నిధి నుబ్బుచున్నయది నీ బాహాప్రతాపంబు ని
స్సీమంబే నొకింతసే పిచట నుజ్జృంభించి రాజేయుమా
నామీద న్నిగుడింపుమా నిశిత నానాక్రూర నారాచముల్

**9.** కింది వానిలో **ఒక** దానికి అర్థ సందర్భాల్ని రాయండి : *4×1=4*

(i) అవసరం లేనప్పుడడిగితే అప్పులు సులువుగా లభించినట్లు

(ii) పాలికాపు నిన్నే కొట్టాడా !

**10.** కింది వానిలో **ఒక** ప్రశ్నకు సమాధానం రాయండి : *8×1=8*

(i) వానాకాలంలో నగర జీవితంలో ఎదురయ్యే సమస్యలు పరిష్కారమార్గాలు.

(ii) సత్యభామకు అమరావతిలో కలిగిన పరాభవాన్ని తెల్పి ప్రతీకారం తీర్చుకున్న తీరు వివరించండి.

**11.** కింది వానిలో **ఒక** ప్రశ్నకు సమాధానం రాయండి : *8×1=8*

(i) నాటక లక్షణాల్ని తెల్పి ఏదైనా ఒక సాంఘిక నాటకాన్ని విశ్లేషించండి.

(ii) శతక లక్షణాల్ని తెల్పి ఒక భక్తి శతకాన్ని పరిచయం చేయండి.

**12.** కింది వానిలో **ఇద్దరు** కవుల్ని పరిచయం చేయండి : *4×2=8*

(i) అల్లసాని పెద్దన

(ii) తిరుపతి వేంకటకవులు

(iii) రాయప్రోలు సుబ్బారావు